హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన సీపీ

రఘునాథపాలెం, జనవరి 25 : జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ పీ శ్రీసుధ, జస్టిస్ భీమపాక నగేశ్, జస్టిస్ కాజా శరత్ ను ఖమ్మం సీపీ సునీల్‌దత్ శనివారం కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. నగరంలోని ఎన్నెస్పీ గెస్ట హౌజ్ చేరుకున్న న్యాయమూర్తులు పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.

క్రీడలతో మంచి ఆరోగ్యం : మేయర్

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, జనవరి 25 : ఆధునిక జీవనంలో క్రీడలతో మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మమత రోడ్డులోని హార్వెస్ట్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. కార్పొరేటర్ బీజీ క్లమెంట్, వైఎంసీఏ కార్యదర్శి సుధాకర్, కోశాధికారి శేఖర్‌రాజు పాల్గొన్నారు.

ఆర్జేసీలో వీడ్కోలు వేడుకలు

మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం అర్బన్, జనవరి 25 : ఖమ్మం నగరంలోని ఆర్జేసీ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రణాళికతో ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మిపతి, ఇన్‌చార్జి ఉపేందర్ పాల్గొన్నారు.

యువకళోత్సవ్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్స్

ఖమ్మం అర్బన్, జనవరి 25 : ఖమ్మం నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో శనివారం యువకళోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్ పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి బాల బాలికలకు వివిధ విభాగాల్లో నిర్వహించారు. దీనిలో నగరంలోని తెలంగాణ నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థినులు బృంద జానపద నృత్య విభాగంలో సత్తా చాటారు. విద్యార్థులను డైరెక్టర్స్ గన్నవరపు చంద్రశేఖర్, కొదుమూరి నాగపవన్, లక్కిరెడ్డి చంద్రశేఖర్, నరేంద్రకుమార్ అభినందించారు.

ప్రజాపాలన గ్రామసభల దరఖాస్తులు 13,942

ఖమ్మం రూరల్, జనవరి 25: మండలంలో నాలుగు రోజుల పాటు జరిగిన గ్రామ సభల్లో 13,942 దరఖాస్తులను లబ్ధిదారులు అధికారులకు అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 5,514, రేషన్ కార్డుకోసం 4,705, రైతు భరోసా అభ్యంతరాలకు 310, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 3,395 దరఖాస్తులు వచ్చాయి.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **దిన్నంపల్లి కుమారి**,W/o. **భిక్షం**, **వయస్సు** : 53 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ఇ.నెం. 5-51, రేజర్ల గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి యిలాభా, రేజర్ల గ్రామ పంచాయితీ, రేజర్ల గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా రేజర్ల గ్రామములో వున్న నివేశన స్థలము 517.33 చ॥గ॥ల స్థలము అందు నిర్మించుకున్న ఇ.నెం. 5-51వ నెంబరు అస్సెస్‌మెంట్ నెం. 705, రేకుల ఇల్లు, కరెంట్ సర్వీస్, లెట్రిన్, బాత్రూమ్, మంచి నీటి పంపుతో యుక్తముగా, **డాక్యుమెంట్ నెం: 2669/2024,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, ఆస్తి కొలత 48 అడుగులు, **దక్షిణం**: మేకల వెంకట మారేష్ గారి ఇల్లు, ఆస్తి కొలత 97 అడుగులు, **పడమర**: కంచర్ల దర్శయ్య గారి స్థలము, ఆస్తి కొలత 48 అడుగులు, **ఉత్తరము**: గద్దల చిన్న శ్రీరాములు గారి ఇల్లు, ఆస్తి కొలత 97 అడుగులు.
ఇట్లు : **గండ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **వామన్తు శ్రీ శివలక్ష్మీ**, W/o. **రమణారావు**, **వయస్సు** : 43 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ముచ్చారం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, ముచ్చారం గ్రామ పంచాయితీ, ముచ్చారం రెవిన్యూ గ్రామంలో విస్తీర్ణం. 163-33 చ॥గజములకు సమానమగు 136.54 చ॥మీటర్లు నివేశన స్థలము మరియు సదరు స్థలములో 3-43/3 Asst.No. 504) ఇంటి నెంబరు గల రేకుల ఇల్లు వైశాల్యం. 112-00 చ॥అడుగులు మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం: 72/2023,** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు**: చామర్తి శోభారాణి గారి స్థలము, **పడమర** : ముస్సంగి శేషకుమార్ గారి ఇల్లు, **ఉత్తరం**: చామర్తి వెంకటేశ్వరరావు గారి ఇల్లు, **దక్షిణం**: గ్రామ పంచాయితీ సి.సి. రోడ్డు.
ఇట్లు : **గండ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మం అర్బన్, జనవరి 25 : జిల్లాలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల అద్దె భవనాలకు తాళాలు వేస్తున్నా, ఎలుకలు కరిచి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా మంత్రులు స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, వెంకటేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బర్రె రాణి**, W/o. **బాలరాజు**, **వయస్సు** : 37 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** అంబేద్కర్‌నగర్, కల్లూరు, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
పెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కల్లూరు గ్రామ పంచాయితీ, కల్లూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 289/ఇ దాఖలా విస్తీర్ణం. 425-00 చ॥గజముల మింజామలే మాలపల్లి హరిజనవాడ నందు 6-52 నెంబరు ఇంటికి సమీపమున గల విస్తీర్ణం. 184-00 చ॥గజములకు సమానమగు 154.56 చ॥మీటర్లు, **డాక్యుమెంట్ నెం: 5534/2012,** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: బర్రె రామారావు గారి స్థలము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : 9 అడుగుల వెడల్పు గల దారి, **దక్షిణం**: గ్రామ పంచాయితీ రోడ్డు.
ఇట్లు : **గండ్ర దీనదయాళ్**
అడ్వకేట్ & నోటరీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా, సెల్ : **9848578963**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముదిగొండ: ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో అధికారులు, విద్యార్థులు, ఖమ్మం రూరల్: సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యార్థుల ర్యాలీలో అధికారులు, పెనుబల్లి: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో

సత్తుపల్లి టౌన్: ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బోనకల్లు: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో శనివారం నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు, కళాశాలల విద్యార్థులతో కలిసి ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని అధికారులు అన్నారు. 'నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలనను అందించే వజ్రాయుధమే.. ఓటు' అని అన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఓటు హక్కును అర్హులంతా పొందాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేస్తే ధైర్యంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించగలమని, ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ బాధ్యత నిర్వర్తించాలన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

మధిర: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వేంసూరు: హైస్కూల్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

తిరుమలాయపాలెం: ర్యాలీ, మానవహారం చేస్తున్న అధికారులు, విద్యార్థులు, వైరాటౌన్: క్రాంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఫోన్లు రికవరీ చేసిన పోలీసులు

బాధితులకు ఫోన్లను అందిస్తున్న పోలీసులు

ముదిగొండ, జనవరి 25: పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ చేసి శనివారం బాధితులకు పోలీసులు అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫోన్లు పొగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని గుర్తించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను ట్రాక్ చేసి పట్టుకున్నామని, వాటిని బాధితులకు అందజేశామని సీఐ మురళీ అన్నారు.

ఆరోగ్యంపై కళాజాత

కారేపల్లి, జనవరి 25: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండలంలో శనివారం కళాజాత ఏర్పాటు చేశారు. ఆరెంపుల సతీశ్ ఆధ్వర్యంలో కళాబృందం ఆటపాటలు, పల్లెసద్దులు వంటి కళారూపాలతో పల్లె వాసులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులు, బీపీ, షుగర్, క్యాన్సర్, హెచ్ఐవీపై చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్సీ సేవలను వినియోగించుకోవాలి

సేవలపై అవగాహన కల్పిస్తున్న మంగయ్య

రఘునాథపాలెం, జనవరి 25: కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందించే ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిమ్మపూడి సెంటర్ నిర్వాహకుడు పర్మిశెట్టి మంగయ్య గ్రామస్తులకు సూచించారు. శనివారం సీఎస్సీ సెంటర్ ప్రచార వాహనం ద్వారా సేవలను ఎల్ఈడీ స్క్రీన్‌పై చూపుతూ అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర క్రికెట్ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, జనవరి 25 : ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి బాలికల అండర్-17 క్రికెట్ పోటీలు ముగిశాయి. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు గాను నిజామాబాద్ మినహాయించి మిగిలిన తొమ్మిది జిల్లాలకు చెందిన మొత్తం 162 మంది క్రికెటర్లు, అధికారులు హాజరయ్యారు. టోర్నీలో మెరుగైన ప్రతిభ కనబరిచిన 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసి ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు హర్యానాలో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు పంపించనున్నారు. పోటీలకు రాష్ట్ర పరిశీలకుడిగా విచ్చేసిన ఎస్ గోపాల్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రకటించినట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కే నరసింహమూర్తి తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టు :

పీ వైష్ణవిరత్న (ఖమ్మం), ఏ అశ్రిత (రంగారెడ్డి), ప్రియాంషి మహరానా (మెదక్), ఆర్ అక్షర (మహబూబ్‌నగర్), డీ సహస్రారాజ్ (వరంగల్), అక్షయ లక్ష్మీరెడ్డి (హైదరాబాద్), అనన్య (ఖమ్మం), టీ అనన్య (రంగారెడ్డి), బీ యమున (ఖమ్మం), కే ప్రతీక (వికెట్ కీపర్, రంగారెడ్డి), బీ అష్మితాసింగ్ (మెదక్), కే దివ్య (మహబూబ్‌నగర్), ఎం ఐశ్వర్య (వికెట్ కీపర్, నల్లగొండ), పీ యశశ్విని (ఖమ్మం), బీ రేవతి (ఖమ్మం), ఈ సంజన (ఆదిలాబాద్).

రిజర్వ్ ఆటగాళ్లు :

పీ బందన (హైదరాబాద్), డీ వెన్నపటేల్ (కరీంనగర్), ఏ నిహారిక (మహబూబ్‌నగర్), సీహెచ్ సాయి సహస్ర (వరంగల్).

హైకోర్టు న్యాయమూర్తిగా తిరుమలదేవి

హైకోర్టు జడ్జిగా ప్రమాణం చేస్తున్న తిరుమలదేవి

పెనుబల్లి, జనవరి 25: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జస్టిస్ ఈడా తిరుమలదేవి నియమితులయ్యారు. తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ ఆమెచే శనివారం ప్రమాణం చేయించారు. సంగారెడ్డికి చెందిన జస్టిస్ తిరుమలదేవికి ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ ఈడా చెన్నయ్య 4వ కుమారుడు, హైకోర్టు న్యాయవాది ఈడా శేషగిరిరావుతో 1988లో వివాహం జరిగింది. తిరుమలదేవి 1964లో జూన్ 2న సంగారెడ్డిలో జన్మించారు. 2012లో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తొలుత నిజామాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తిగా, ఖమ్మం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, వరంగల్, హైదరాబాద్ మెట్రోపాలిటిన్ సెషన్‌కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అనంతరం తెలంగాణ జ్యూడిషియల్ అకాడమీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

కల్లూరు బస్ స్టేషన్‌కు ఉత్తమ అవార్డు

ఉత్తమ అవార్డును అందుకుంటున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి టౌన్, జనవరి 25: ఖమ్మం రీజయన్ పరిధిలోని కల్లూరు ఆర్టీసీ బస్ స్టేషన్ ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. శనివారం జరిగిన ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారం కింద నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కరీంనగర్ జోన్ ఈడీ ఖుఫ్రోష్ ఖాన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ అవార్డుకు ఎంపికైన కల్లూరు బస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను ఖమ్మం డిప్యూటీ ఆర్ఎం పవిత్ర అభినందించారు. అదేవిధంగా ఉత్తమ కేఎంపీఎల్ డ్రైవర్‌గా మహేశ్ ఎంపికయ్యారు.

జిల్లా స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో యాజమాన్యం

సత్తుపల్లి టౌన్, జనవరి 25: ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో సత్తుపల్లి మండలం గంగారం సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ దేశిరెడ్డి తెలిపారు. విద్యార్థులను శనివారం కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

యువ కళోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ

యువ కళోత్సవ్‌లో సత్తా చాటిన విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, జనవరి 25: యువ కళోత్సవ్‌లో భాగంగా ఖమ్మంలో జరిగిన జాషువా పద్యం, డ్రాయింగ్, ముగ్గులు, మెహందీ పోటీల్లో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులకు శనివారం ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కాంతారావు జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి

కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

సత్తుపల్లి టౌన్, జనవరి 25: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనివ్వాలని విశ్వశాంతి కళాశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో శనివారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశభక్తికి చాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'టెన్త్'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విద్యార్థులతో కలిసి రాత్రి బస చేసిన ఏఎస్‌సీడీవో కొత్తా వెంకటేశ్వరరావు

కొణిజర్ల, జనవరి 25: విద్యార్థులు కష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి గుర్తింపు తీసుకురావాలని ఏఎస్‌సీడీవో కొత్తా వెంకటేశ్వరరావు అన్నారు. తని కెళ్లలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి శుక్రవారం రాత్రి బస చేశారు. ప్రభుత్వం అందించే నోట్‌బుక్స్, నాలుగు జతల బట్టలు, బెడ్‌షీట్స్, కార్పెట్, కోట్ డ్రస్, ఇతర మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి శరత్‌బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

28న నాలెడ్జి ఎక్స్‌పో

కర పత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎన్ గోపి

సత్తుపల్లి టౌన్, జనవరి 25: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 28న 'నాలెడ్జి ఎక్స్‌పో' ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు జేవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.గోపి తెలిపారు. శనివారం కళాశాలలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల ల విద్యార్థులను ఆహ్వానిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

వైరాలో చోరీ

చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

వైరాటౌన్, జనవరి 25: వైరాలో తల్లాడ రోడ్డు ఎస్‌వీ ట్రేడర్స్‌లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు పైభాగం నుంచి పగులగొట్టి లోపలికి వెళ్లి సుమారు రూ.3.20 లక్షలు నగదును అపహరించుకొని వెళ్లారు. బాధితుడు కొణతాలపల్లి నగేశ్ వెంటనే వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

జాతీయ స్థాయి పోటీల్లో మాంటిస్సోరి విద్యార్థి ప్రతిభ

మణుగూరు టౌన్, జనవరి 25: జాతీయస్థాయి చెస్ పోటీల్లో మణుగూరు సత్యభాస్కర్ మాంటిస్సోరి స్కూల్ విద్యార్థి టీవీ సాత్విక్ సత్తా చాటాడని ప్రిన్సిపాల్ ఐజాక్ థామస్ శనివారం తెలిపారు. ఏపీలోని పెద్దాపురంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు జరిగిన అండర్ 9 కేటగిరిలో 13వ జాతీయ స్థాయి స్కూల్స్ చెస్ చాంపియన్ షిప్‌లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పూణెలో జరిగిన 37వ నేషనల్ చెస్ చాంపియన్ షిప్‌లో జాతీయ స్థాయిలో 28వ స్థానం కైవసం చేసుకున్నాడు.

బడిఈడు పిల్లలను బడిలోనే చేర్పించాలి

బడిఈడు పిల్లలను గుర్తిస్తున్న మంచుకొండ ఉపాధ్య